# టచ్ మి నాట్



## మధుబాబు

# టచ్ మి నాట్

రచన

మధుబాబు

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# టచ్ మి నాట్

సడన్‌గా బ్రేకు వేయటంతో కీచుధ్వనులు చేస్తూ ఆగిపోయింది వాత్సవ ఎక్కిన ఆటోరిక్షా. అటువంటి పని జరుగుతుందని ఎక్స్‌పెక్ట్ చేయక పోవడంవల్ల ముందుకు తూలాడు.

"క్షమించాలి సాబ్... నన్ను మీరు క్షమించేయాలి" ఆందోళనగా అంటూ సహాయం చేయటానికి ప్రయత్నం చేశాడు ఆటోడ్రయివర్.

ఎదుట వున్న ఐరన్ రాడ్‌కి పొడుచుకుని, పోటెత్తిపోతున్న ముఖాన్ని అరిచేత్తో అదుముకుంటూ, అతని సహాయం అవసరం లేకుండానే లేచి కూర్చున్నాడు వాత్సవ. ఎందుకు అలా ఆటోని సడన్‌గా ఆపేయవలసి వచ్చిందో డ్రయివర్‌ని అడగాల్సిన అవసరం కలుగలేదతనికి.

వచ్చేపోయే వెహికిల్స్‌తో, వేగంగా అడుగులువేసే పాదచారులతో ఎప్పుడు చూసినా రష్‌గా వుండే ఒక నాలుగురోడ్ల కూడలి దగ్గర ఆగి పోయింది ఆటో.

ఎక్కడి వెహికిల్ అక్కడే ఆగిపోయేటట్లు పాదచారులందరూ భయంతో కంపించిపోయేటట్లు గొంతులు చించుకుని కేకలు పెడుతున్నారు కూడలి మధ్యలో చిందులు తొక్కుతున్న పెద్దమనుష్యులు కొందరు.

సోడా బాటిల్స్‌తో, సైకిల్ చైన్లతో, పొడుగాటి ఐరన్ రాడ్స్‌తో ఒకరి నొకరు అతిదారుణంగా హింసించుకుంటున్నారు.

"భాగో... భాగ్ జావో..." అని ఒకరినొకరు హెచ్చరించుకుంటూ చట్రాతిమీద కొట్టిన చిల్లపెంకుల్లా చెల్లాచెదరైపోతున్నారు అక్కడి జనం.

మెరుపువేగంతో షట్టర్స్ కిందికి దించేసి తమ దుకాణాలను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు ఆ చుట్టుపట్ల వుండే షాపుల యజమానులు.

"అసలు ఎందుకు జరుగుతోంది ఈ గోల? ఎవరి కారణంగా జరుగుతోంది?" ఆశ్చర్యం నిండిన కనులతో ఆ దృశ్యాన్ని చూస్తూ ఆటోడ్రయివర్‌ని అడిగాడు వాత్సవ.

సమాధానం ఇవ్వటానికి నోటిని తెరిచాడతను. అంతలోనే ఆ ప్రయత్నాన్ని విరమించుకొని, అర్జంటుగా అవతలికి పరిగెత్తాడు.

అంతకుముందు ఒక క్షణంవరకూ అతను నిలబడిన ప్రదేశంలోకి గింగిరాలు తిరుగుతూ వచ్చిపడింది ఒక సోడాబాటిల్. చెవులు చిల్లులుపడే శబ్దంతో నాటుబాంబు మాదిరి ముక్కలు ముక్కలైపోయింది.

ఆఖరి క్షణంలో ఒక అడుగు వెనక్కి వేసి, ఆటో వెనుకభాగంలోకి జరిగాడు వాత్సవ. సోడా బాటిల్ ముక్కలు తనను గాయపరచకుండా కాపాడుకోగలిగాడు.

"రండి సాబ్... రండి... అక్కడినించి వచ్చేయండి... వచ్చేయండి..." ఖంగారు నిండిన కంఠంతో బిగ్గిరిగా అరిచి అతన్ని హెచ్చరించాడు ఆటో డ్రయివర్. వంద అడుగుల దూరంలో వున్న ఒక కిళ్ళీబడ్డీ చాటుకు పారిపోయి, తల బయటికి కనిపించేలా తొంగిచూస్తున్నాడతను.

రివ్వురివ్వున వచ్చిపడిన రెండు సోడాబాటిల్స్‌ని అంతకుముందు లాగానే ఆఖరిక్షణంలో తప్పించుకుని, తను కూడా అటుకేసి పరిగెత్తాడు వాత్సవ.

"ఈ గొడవ ఇంకా ఇంకా పెరిగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి సాబ్... మీ వంటి పెద్దవాళ్ళు ఇక్కడ వుండటం మంచిది కాదు..." అతని చేతిని పట్టుకుని బడ్డీచాటుకి లాగుతూ సలహా ఒకటి ఇచ్చాడు ఆటో డ్రయివర్.

"నీ సంగతేమిటి? రోడ్డుమీదే వుండిపోయిన నీ ఆటోకి ఏదయినా జరిగితే నీ పరిస్థితి ఏమిటి?" అతని మాదిరిగానే ముందుకు వంగి రోడ్డు మీదికి చూస్తూ అడిగాడు వాత్సవ.

"ఎప్పుడో ఒకప్పుడు ఇటువంటి పరిస్థితి ఎదురౌతుందని మాకు తెలుసు సాబ్... ఫుల్‌గా ఇన్స్యూర్ చేయించేశాను నా బండిని... అది నాశనం అయితే హాయిగా, ఆనందంగా ఇంకోటి వస్తుంది" అంటూ బడ్డీకి పాతిక గజాల దూరంలో వున్న ఒక చిన్న సందును అతనికి చూపించాడు ఆటోడ్రయివర్.

"ఆ సందువెంబడి పరిగెత్తితే పది నిముషాల్లో బకరా సెంటర్‌ని చేరుకుంటారు. అక్కడ ఆటోలు దొరికినా, దొరక్కపోయినా, సిటీబస్సులు మాత్రం చాలా దొరుకుతాయి. మీరెళ్ళిపోండి" అని ఆ ప్రదేశాన్ని వదిలి అవతలకి పోయే మార్గాన్ని చూపించాడు.

అవసరం వున్నా లేకపోయినా తమ ఆటోలు ఎక్కినవారిపట్ల అమర్యాదకరంగాను, కాస్తంత అసహ్యకరంగాను ప్రవర్తించే ఆటోడ్రయివర్లను చాలామందిని చూసి వున్నాడు వాత్సవ.

కస్టమర్స్ శ్రేయస్సును కాంక్షించే డ్రయివర్‌ని చూడటం మాత్రం అదే మొదటిసారి.

"నీ గైడెన్స్‌కి చాలా థ్యాంక్స్ బ్రదర్..." అంటూ ప్యాంటు జేబులోనుంచి వాలెట్‌ని తీసి ఒక కరెన్సీ నోటును అతని చేతిలో పెట్టాడు.

"వెళ్ళిపోండి సాబ్... మీరు వెంటనే వెళ్ళిపోండి..." ఆ నోటును ప్యాంటు జేబులోకి నెట్టుకుంటూ అతన్ని తొందర పెట్టాడు డ్రయివర్. బడ్డీని వదిలి అతను చూపించిన సందుకేసి అడుగులు వేశాడు వాత్సవ. పద్దెనిమిది గజాల దూరం వరకూ సజావుగానే పడ్డాయి అవి....

పందొమ్మిదో గజాన్ని అధిగమిస్తుండగా అనుకోని యాంగిల్‌లో వచ్చి అతన్ని చుట్టుముట్టింది ఎదురుచూడని ప్రమాదం ఒకటి.

లావుగా, పొడవుగా వున్న బేస్‌బాల్ బేట్స్ వంటి కర్రల్ని పట్టుకుని ఆ సందులో ఒక గోడచాటున నిలబడి వున్నారు నలుగురు ఆజానుబాహులు. పరుగుపరుగున వస్తున్న వాత్సవను చూడగానే పట్టరాని సంతోషంతో చెవులు చిల్లులుపడిపోయేటట్లు అరిచారు. అరవటంతో ఆగలేదు...

తమ ఆయుధాల్ని గాలిలోకి ఎత్తి అతన్ని చుట్టుముట్టారు. ఆ దృశ్యాన్ని చూసిన ఆటోడ్రయివర్‌కి మతిపోయినట్లయ్యింది. "అయ్యయ్యో! వచ్చేయండి సాబ్... వెనక్కి వచ్చేయండి" అని అరుస్తూ, బడ్డీచాటునుంచి పరిగెత్తుకు వచ్చాడతను.

ప్రమాదంలో చిక్కుబడబోతున్న వాత్సవ చేతిని పట్టుకుని వెనక్కి తీసుకుపోవాలని అతని ఉద్దేశ్యం...

పది గజాల దూరం కూడా అతను పోకముందే, అంతకుముందు అరిచిన అరుపులకంటే నాలుగింతలు ఎక్కువ శృతిలో గావురుమన్నారు ఆ ఆజానుబాహులు.

తమ చేతుల్లో వున్న ఆయుధాలతో వాత్సవ తల పగిలిపోయేటట్లు కొట్టాలని వారు చేసిన ప్రయత్నం అర్థాంతరంగా బెడిసికొట్టింది.

అమాయకపు చూపులు చూస్తూ చేతులు జోడించి, మోకాళ్ళమీద కూలబడిపోవటమో, గోలగోలగా అరుస్తూ వెనుతిరిగి పారిపోవటమో చేయాల్సిన వాత్సవ, అటువంటిపనులు ఏవీ చేయలేదు. షర్టు చేతుల్ని కొద్దిగా పైకి లాక్కుని అగ్గిరాముడి మాదిరి ఆ నలుగురు ఆజానుబాహుల మీదా విరుచుకుపడ్డాడు.

కన్నుమూసి కన్ను తెరిచేటంతలో, తమ ఆయుధాల్ని వదిలేసి అల్లంత దూరంలోకి పారిపోయారు వారిలో ఇద్దరు. ముక్కుల్లోనుంచి వలవలా కారుతున్న రక్తాన్ని ఆవటంకోసం ముఖాన్ని చేతులతో అదుముకుంటూ ఇంకో ప్రక్కకు పరుగుతీశాడు మూడో వ్యక్తి.

చేతిలోని దుడ్డుకర్రను బాణాకర్ర మాదిరి గిరగిరా తిప్పుతూ అడుగు అడుగు చొప్పున సందులోకి జరుగుతున్నాడు ఆఖరి వ్యక్తి.

"ఇప్పుడే చెపుతున్నాను... నన్ను ఎదిరించటానికి ప్రయత్నించకు. నా సమీపంలోకి వచ్చావంటే నీ తల మూడు ముక్కలైపోతుంది... వెళ్ళి పో... నీ దారిన నువ్వు ఇక్కడినించి పారిపో..."

కంఠంలోని వణుకును కప్పి పెట్టుకోవటానికి ప్రయత్నిస్తూ, వికృతంగా హెచ్చరిస్తున్నాడు. పారిపోవటమే మంచిదని వాత్సవకు అనిపిస్తూనే వున్నది. తనకు సంబంధించని ఆ గలాటాలో ఇన్‌వాల్వ్ కావటం తన ఆరోగ్యానికి ఎంతమాత్రమూ మంచిది కాదని కూడా హెచ్చరికలు చేస్తోంది అతని వివేకం.

అయినా సరే అందుకు సహకరించలేదు అతని పాదాలు. "మీరు ఎవరు బ్రదర్? ఎందుకని ఈ సెంటర్‌ని టెర్రరైజ్ చేస్తున్నారు." అని అడుగుతూ అతనికేసి అడుగులు వేశాడు.

సినిమా తెరమీద కనిపించే బొమ్మల మాదిరి అతి వేగంగా ప్రత్యక్షం అయ్యాయి ఆ ఆజానుబాహుడి ముఖంలో రకరకాల భావాలు.

చేతుల్లో వున్న కర్రను చటుక్కున ముందుకు విసిరాడతను. గిరుక్కున వెనుతిరిగి సందు చివరికి పారిపోయే ప్రయత్నం చేశాడు.

చటుక్కున తలను వంచుకుని, రివ్వుమంటూ వచ్చిన ఆ దుడ్డుకర్రనుంచి కూడా తప్పించుకున్నాడు వాత్సవ.

సుడిగాలి మాదిరి వేగంగా పరుగుతీసి, రెండే రెండు క్షణాల్లో ఆ వ్యక్తిని సమీపించాడు వాత్సవ.

కార్నర్ చేయబడిన పిల్లి మాదిరి చాలా వయొలెంట్‌గా ఎదురు తిరిగాడు ఆ వ్యక్తి. తన దుస్తుల్లో నుంచి పొడవాటి పేష్కప్‌ని బయటికి లాగి వాత్సవ గుండెలమీద పొడవటానికి చూశాడు.

ఒకే ఒక పిడికిటి పోటుతో అతని ఆయుధాన్ని గాలిలోకి ఎగరగొట్టాడు వాత్సవ. ఎడమ పాదాన్ని ఎత్తి బలంగా తన్నాడు అతని తొడల మీద.

బ్యాలెన్స్ నిలబెట్టుకోవడం చేతకాక నాలుగు అడుగులు వెనక్కి తూలి, ఒక మురుగు గుంటలో పడ్డాడు ఆ వ్యక్తి. అతని గుండెల మీద కుడిపాదాన్ని పెట్టి బలంగా క్రిందికి అదిమాడు వాత్సవ.

"పదునైన పేష్కప్‌తో నన్ను హత్య చేయటానికి ప్రయత్నించావని కేసు పెట్టి నిన్ను కటకటాల వెనక్కి నెట్టించేస్తాను. ఏమాత్రం వీలున్నా ఉరికంబానికి ఎక్కించేందుకు ప్రయత్నిస్తాను..." అంటూ ప్యాంటు జేబులో నుంచి సిగరెట్ ప్యాకెట్‌ని బయటికి తీశాడు సిగరెట్ వెలిగించుకోవటానికి .

తమను చూసిన మరుక్షణం భయంతో వణికిపోతూ ఆమడదూరం పారిపోవాల్సిన వ్యక్తి, ఆ పని చేయకపోగా, హాయిగా సిగరెట్ కాల్చుకోవటానికి సిద్ధం అవుతూ వుండటాన్ని గమనించి, మరింత భయంతో వణికిపోయాడు ఆ వ్యక్తి.

"మీరెవరో తెలియక బుద్ధి గడ్డితిని మీ మీదికి ఎగబడ్డాను... నన్ను వదిలేయండి సాబ్... మీ కాళ్ళకు మొక్కుతాను... నన్ను వెళ్ళిపోనీయండి సాబ్..." అంటూ రెండు చేతులూ జోడించాడు.

అతని గుండెలమీది పాదాన్ని వెనక్కి తీసుకోలేదు వాత్సవ.... మరింత గట్టిగా అదిమి అతని నోటిని మూయించాడు. "ఇందాక అడిగిన మాటకు సమాధానం చెప్పు...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1280**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**